
రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:33 (గురువారం సాయంత్రం)

సహర్: 4:58 (శుక్రవారం ఉదయం)





నీటి పారుదలకు పెద్దపీట


నీటిపారుదల రంగానికి పెద్దపీట వేస్తూనే.. నగరాభివృద్ధికి కూడా భారీ మొత్తంలో నిధులను కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క బుధవారం శాసన సభలో ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో ఉమ్మడి ఓరుగల్లు పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల సహా పలు ప్రాజెక్టులు, సరస్సులు, వాగుల అభివృద్ధికి రూ.4,028.59కోట్లు కేటాయించారు. అలాగే వరంగల్‌ను ఎడ్యుకేషన్, హెల్త్, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు టు టైర్ సిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోనున్నట్టు ప్రకటించారు. వీటితో పాటు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు, నియోజకవర్గాల్లో నైపుణ్య కేంద్రాలు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు లాంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే ప్రజా సంక్షేమంలో భాగంగా యువతకు రాజీవ్ యువవికాసం, అన్నదాతలకు రైతుభరోసా పథకాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, చేనేతలకు లబ్ధి చేకూరేలా పలు పథకాలకు నిధుల కేటాయింపు జరపడం పట్ల ఆయా వర్గాల వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రకటన చేసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ఖాళీగా ఉన్న 435 కార్యకర్తలు, 400 ఆయాల పోస్టులు భర్తీ అవుతాయన్న ఆశలు చిగురించాయి.

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి

- ఉమ్మడి జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు రూ.1,343.59కోట్లు
- పలు రంగాలకు రూ.495.93కోట్లు
- నగర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు
- భూగర్భ డ్రెయినేజీకి పెద్దమొత్తంలో నిధులు సమకూరే అవకాశం
- ప్రతీ నియోజకవర్గానికి నాలెడ్జ్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు
- భర్తీకానున్న అంగన్వాడీ టీచర్ల పోస్టులు
- యువ వికాసం కింద 92వేల మందికి లబ్ధి!
- హైదరాబాద్-వరంగల్ మధ్య ఇండస్ట్రియల్ కారిడార్
- విద్య, వైద్య, ఐటీ హబ్‌గా వరంగల్

రాష్ట్ర బడ్జెట్‌లో ఓరుగల్లుకు భారీగా నిధుల కేటాయింపు

భట్టి విక్రమార్క పద్దులో కాళేశ్వరం నిర్వహణకు రూ.2685కోట్లు



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల సహా పలు ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులు, సరస్సులు, వాగుల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింది. మొత్తం రూ.4028.59 కోట్లు ఇస్తున్నట్టు ప్రకటించగా.. ఇందులో సింహభాగం కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ. 2,685కోట్లు ఇచ్చింది. జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్వహణ, మరమ్మతులకు రూ.77.43కోట్లు, పరివాహక ప్రాంతాభివృద్ధి పథకం కింద దేవాదులకు రూ.307 కోట్లు, ఏఐబీపీ కింద రూ.435కోట్లు, రామప్ప సరస్సుకు రూ.2కోట్లు, లక్నవరానికి రూ.2కోట్లు, గుండ్లవాగుకు రూ.10కోట్లు, వరద నీటి ప్రాజెక్టుకు రూ.38.37కోట్లు, పాకాల సరస్సు నిర్వ హణ, అభివృద్ధికి రూ.33.39కోట్లు కేటాయించారు. కాగా కంతనపల్లి ప్రాజెక్టుకు రూ.283.9కోట్లు, రామప్ప సరస్సు నిర్వహణ, సుందరీ కరణకు రూ.20 కోట్లు, ములుగులోని పాలెంవాగుకు రూ.35కోట్లు,

మిగతా 7వ పేజీలో...

ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయిలా..

- కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ.2,685కోట్లు
- దేవాదుల : రూ.77.43 కోట్లు
- దేవాదుల (కాడా కింద) : రూ. 307 కోట్లు.
- దేవాదుల (ఏఐబీపీ) : రూ. 435 కోట్లు.
- రామప్ప సరస్సు : రూ.22కోట్లు
- లక్నవరం : రూ.2కోట్లు
- గుండ్లవాగు : రూ.10కోట్లు
- వరదనీటి ప్రాజెక్టు : రూ.38.37కోట్లు
- పాకాల : రూ.33.39కోట్లు
- కంతనపల్లి : రూ.283.9కోట్లు.
- ములుగు పాలెంవాగు : రూ. 35 కోట్లు.
- వాజేడు మోడికుంట వాగు : రూ.99.50 కోట్లు.
- మొత్తం : రూ.4,028.59కోట్లు

ఇతర రంగాలకు ఇలా..

- కాళేశ్వరం టూరిజం సర్క్యూట్‌కు : రూ.10కోట్లు.
- కాకతీయ విశ్వవిద్యాలయానికి : రూ. 50 కోట్లు.
- వరంగల్, కరీంనగర్ జిల్లాలకు కలిపి అభివృద్ధి కోసం : రూ.41కోట్లు.
- కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీకి : రూ. 20కోట్లు.
- వరంగల్ మహానగర పాలక సంస్థకు : రూ. 50 కోట్లు.
- వరంగల్ స్మార్ట్ సిటీ పథకం కింద : రూ.170.09 కోట్లు.
- అమృత్ పథకం కింద : రూ.154.84కోట్లు
- మొత్తం : రూ.495.93 కోట్లు

వీటితో పాటు వరంగల్ మహానగర అభివృద్ధిలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణానికి రూ.4,170కోట్లు అంచనా వ్యయం కాగా, అందులో తొలివిడతగా ఈ బడ్జెట్ నుంచి రూ.2500కోట్లు వచ్చే అవకాశం ఉంది.



రాజేశ్వర్‌రెడ్డి
భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్

ప్రత్యేకం

కార్మికుల రక్షణకు ప్రత్యేక చర్యలు

- రాజేశ్వర్‌రెడ్డి, జనరల్ మేనేజర్, భూపాలపల్లి సింగరేణి ఏరియా

ఆంధ్రజ్యోతి: వేసవిలో కార్మికుల రక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టబోతున్నారు?

జీఎం: వేసవిలో కార్మికుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టబోతున్నాం. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 నుంచి మజ్జిగ ప్యాకెట్లను అందరికి పంపిణీ చేస్తాం. రెస్ట్ షెల్టర్లపై గడ్డి, తుంగ కప్పిస్తాం. అలాగే చల్లని నీటిని అందుబాటులో ఉంచుటకు ఫ్రిడ్జ్‌లు, రంజాన్‌లు, కుండలు ఏర్పాటు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: వేసవితో బొగ్గు ఉత్పత్తి ఏమైనా తగ్గే అవకాశాలున్నాయా?

జీఎం: ఉత్పత్తి తగ్గే అవకాశాలేమి లేవు. లక్ష్యం మేరకు బొగ్గు వెలికితీసేలా ప్రత్యేక చర్యలు చేపడుతాం.

ఆంధ్రజ్యోతి: కార్మికుల గైర్హాజరు ఎంత ఉంది? కౌన్సిలింగ్ ఏమైనా ఇస్తున్నారా?

జీఎం: ఏరియాలో కార్మికుల గైర్హాజరు 40 శాతం ఉంది. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన యువతే గైర్హాజరవుతున్నట్లు గుర్తించాం. అలాంటి వారందరికీ వివిధ స్థాయిల్లో కౌన్సిలింగ్ ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సింగరేణి ఉద్యోగంలో చేరేందుకు మహిళలు ఆసక్తి చూపుతున్నారా?

జీఎం: చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మా వద్ద 18 మంది మహిళలు అండర్ గ్రౌండ్‌లో పని చేస్తున్నారు. వారికి త్వరలోనే వివిధ విభాగాల్లో పని చేయుటకు అవకాశాలు కూడా కల్పించబోతున్నాం.

ఆంధ్రజ్యోతి: క్వార్టర్స్ కౌన్సిలింగ్‌లో సీనియర్లకు అన్యాయం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి.. మీరేమంటారు?

జీఎం: అలాంటిదేమి లేదు. ఏ ఒక్క క్వార్టర్ కూడా కౌన్సిలింగ్ లిస్టులో వేయకుండా కేటాయించం. అలాగే, క్వార్టర్స్‌లో ఉన్న ప్రైవేటు వ్యక్తు లందరిని ఖాళీ చేయించాం.

ఆంధ్రజ్యోతి: సింగరేణి భూముల నుంచి మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయనే విమర్శలొస్తున్నాయి.. మీరేమంటారు?

జీఎం: మట్టి తవ్వకాలకు ఆస్కారమే లేదు. గతంలో కొంత మంది మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు మా దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకున్నాం. మళ్లీ ఆ పరిస్థితి ప్రస్తుతం లేదు. అలాంటిదేమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలి.

ఆంధ్రజ్యోతి: గతంలో ఉన్న సింగరేణి జీఎం ఇంకా తన క్వార్టర్‌ను ఖాళీ చేయలేదని తెలిసింది.. నిజమేనా?

జీఎం: వారం రోజుల కిందటే సదరు జీఎం క్వార్టర్ ఖాళీ చేశారు. మా సంస్థలో ఎలా అంటే ఎవరైనా బదిలీ అయిన తరువాత వారి ఏరియాలో క్వార్టర్ దొరికాక పాత క్వార్టర్ ఖాళీ చేస్తారు.

- కృష్ణకాలనీ (ఆంధ్రజ్యోతి)

పది పరీక్షల కోసం సర్వం సన్నద్ధం

- రేపటి నుంచి వార్షిక పరీక్షలు
- ములుగు జిల్లాలో 3,134 మంది విద్యార్థులు
- నిర్వహణకు 251 మంది సిబ్బంది
- 21 కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

ములుగు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షల కోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయ్యింది.

115 పాఠశాలలు 3,134 మంది విద్యార్థులు

ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పరిధిలో జిల్లా వ్యాప్తంగా 115 ఉన్నత పాఠశాలల్లో 3,134 మంది పదవ తరగతి విద్యార్థులున్నారు. వీరిలో బాలికలు 1,523 మంది కాగా, బాలురు 1,611 మంది. 2,934 మంది ఇంగ్లీషు మీడియంలో, 200 మంది తెలుగు మీడియంలో పరీక్షలు రాయనున్నారు. ఏటూరునాగారం మండలంలో 407 మంది, గోవిందరావుపేటలో 289 మంది, కన్నాయిగూడెంలో 63 మంది, మంగపేటలో 380 మంది, ములుగులో 1,117 మంది, తాడ్వాయిలో 298 మంది, వెంకటాపూర్‌లో 182 మంది, వాజేడులో 123 మంది, వెంకటాపురం మండలంలో 275 మంది విద్యార్థులున్నారు.

251 మంది సిబ్బందితో పరీక్షల నిర్వహణ

టెన్త్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా జరిపించేందుకు మొత్తం 251 మంది సిబ్బందిని నియమించారు. 21 పరీక్షా కేంద్రాలకు గాను 21 మంది చొప్పున చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 201 మంది ఇన్విజిలేటర్లు, నలుగురు రూట్ ఆఫీసర్లను నియమించారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలుండగా.. పరీక్షా కేంద్రాలను 12 జోన్‌లుగా, రెండు రూట్లుగా విభజించి నలుగురు రూట్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించారు. చీఫ్ సూపరింటెండెంట్ల కార్యాలయాలలో 21 సీసీ కెమెరాలను అమర్చారు. కాగా, పోలీస్ స్టేషన్‌కు దూరంగా మల్లంపల్లి, రాజుపేట, మేడారం పరీక్షా కేంద్రాలుండగా అక్కడ భద్రతను పెంచారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ములుగు మండలంలో 7, గోవిందరావుపేటలో 2, తాడ్వాయిలో 2, ఏటూరునాగారంలో 3, వాజేడులో 1, వెంకటాపురంలో 2, మంగపేటలో 3 కేంద్రాలనుఏర్పాటుచేశారు.

విద్యార్థులకు బస్సు సర్వీసులు

కన్నాయిగూడెం మండలంలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. అక్కడి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఏటూరునాగారం మండలంలో పరీక్ష రాయాల్సి ఉంది. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 6.30 గంటలకు కన్నాయిగూడెం నుంచి ఏటూరునాగారం బయలుదేరే బస్సును 7.30 గంటలకు మార్చారు. బండారుపల్లి మోడల్ స్కూల్‌కు ములుగు బస్టాండు నుంచి 8.30గంటలకు బస్సు బయలుదేరేలా చేశారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం..

- పాణిని, జిల్లా విద్యాశాఖాధికారి, ములుగు



ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం. గతేడాది నవంబరు నుంచి ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాం. పరీక్షల కోసం విద్యార్థులను సిద్ధం చేశాం. మానసికంగా ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాం. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.





ఏటూరునాగారంలోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం

అటవీ శాఖలో భారీ కుంభకోణం?

- తునికాకు బోనస్ చెల్లింపుల్లో అవకతవకలు
- కూలీల ఖాతాల్లో జమ చేసిన డబ్బును కాజేసిన అధికారులు
- అమాయక కూలీలపై కేసులు నమోదు
- అక్రమాలకు అడ్డాగా ఏటూరునాగారం డివిజన్ కార్యాలయం

6

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

- డీఎంహెచ్‌వో మధుసూదన్

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్ష చేయించిన వారు, చేసిన వారు శిక్షార్హులు అవుతారని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. బుధవారం భూపాలపల్లి కలెక్టరేట్ సముదాయంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 5 ప్రభుత్వ ఆధీనంలో, 9 ప్రైవేటు ఆస్పత్రుల్లో పని చేస్తున్నాయన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలపై 9440586982 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీదేవి, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, పిడియాట్రిషన్ డాక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు



లొంగిపోయిన పద్మ, స్వర్ణకు చెక్కులు అందిస్తున్న ఎస్పీ శబరీశ్

ములుగు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : జనజీవన స్రవంతిలో కలిసిన ఇరువురు మహిళా మావోయిస్టులకు జిల్లా ఎస్పీ శబరీశ్ బుధవారం రివార్డు చెక్కులను అందజే శారు. ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరికి చెందిన మావోయిస్టు పార్టీ నేషనల్ పార్కు ఏరి యా కమిటీకి చెందిన అలువ స్వర్ణ, ములు గు జిల్లా కన్నాయిగూడెం మండలానికి చెందిన డీవీసీఎం పుల్సం పద్మ ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. సరెండ ర్ కమ్ రీహాబిలిటేషన్‌లో భాగంగా ప్రభుత్వం స్వర్ణకు రూ.4లక్షలు, పద్మకు రూ.5లక్షల చొప్పున పునరావాస ప్యాకేజీ మంజూ రు చేయగా చెక్కుల రూపంలో ఎస్పీ వారి కి అందజేశారు. వీరికి ప్రభుత్వం పక్కాన అండగా ఉంటామని, భవిష్యత్ అవసరాల ను తీర్చుతామని తెలిపారు. మిగతా మావో యిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని ఎస్పీ సూచించారు.

ముస్లిం మైనారిటీలకు బడ్జెట్‌లో రూ.3వేల కోట్లు

- రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత
- రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడి
- ములుగులో ఇఫ్తార్ విందు



ముస్లిం మతపెద్దకు ఖర్జూర తినిపిస్తున్న మంత్రి సీతక్క

వివరాలు 7వ పేజీలో...

WANTED TEACHERS

High School :- English, Telugu(TPT), Hindi(HPT) Mathematics, General Science and Social Studies

Primary :- Maths, English, Science and Social Studies

Pre-Primary :- Mother Teachers-4

Other Staff :- P.E.T., Computer Operator, Accountant and Drawing Master

DATE OF INTERVIEW : 23-03-2025 AT 9 : 00 am

CHAITANYA HIGH SCHOOL (E.M)
Chelpur, M: Ganpur, Dist : Jayashankar Bhupalpally
Cell : 9705012320, 9705012321

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY

ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి

బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-

ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-

సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...

వివరాలకు సంప్రదించగలరు

హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

రుణాల పంపిణీలో
నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

- మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్


మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. పంటల రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో బుధవారం జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్, రబీకి సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, రానున్న సీజన్‌లో రైతాంగానికి అందించాల్సిన రుణాలు, తదితర అంశాలపై బ్యాంకుల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో క్రాప్ లోన్లు 69.50 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్లు 107.44 శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 109.48 శాతం లక్ష్యాలను పూర్తి చేశారన్నారు. పూర్తిస్థాయిలో రుణాల లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని సూచించారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉన్నాయన్నారు. క్రమం తప్పకుండా సమీక్షించుకుంటూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు అర్హత కలిగిన రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీలను మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు, బ్యాంకర్లు సాయిచరణ్‌రెడ్డి, సత్యనారాయణమూర్తి, చంద్రశేఖర్, విజయనిర్మల, డాక్టర్ కిరణ్‌కుమార్, మరియన్న, విజయ, శ్రీమన్నారాయణరెడ్డి, దేశీరాంనాయక్ పాల్గొన్నారు.

అక్రమ దందాలపై ఉక్కుపాదం

- మానుకోట ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్
- నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌లో రికార్డుల పరిశీలన


నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

నర్సింహులపేట (మహబూబాబాద్ జిల్లా), మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రభుత్వ నిషేధిత అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బంది క్వార్టర్స్‌తో పాటు పోలీస్‌స్టేషన్ పరిస రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరస్థుల వలలో విద్యావంతులతోపాటు వివిధ వర్గాల ప్రజలు ఎక్కువగా మోసపోతున్నారని చెప్పారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు, ఫేస్‌బుక్ లింకులకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతటి వ్యక్తినైనా సహించేది లేదని చెప్పారు. ఠాణాకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవమర్యాదలను పెంపొందించి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్, సీఐలు గణేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అటవీ శాఖలో భారీ కుంభకోణం?

- తునికాకు బోనస్ చెల్లింపుల్లో అవకతవకలు
- కూలీల ఖాతాల్లో జమ చేసిన డబ్బును కాజేసిన అధికారులు
- అమాయక కూలీలపై కేసులు నమోదు
- అక్రమాలకు అడ్డాగా ఏటూరునాగారం డివిజన్ కార్యాలయం

ఏటూరునాగారం రూరల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అటవీశాఖ డివిజన్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారినట్లు విశ్వసనీయ సమాచారం. తునికాకు బోనస్ డబ్బుల్లో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయి. గత రెండేళ్లుగా ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారుల బాగోతాలు ఆలస్యంగా వెలుగు చూస్తున్నాయి. అమాయక కూలీల ఖాతాల్లో తునికాకు బోనస్ డబ్బులను అటవీ శాఖాధికారులు జమ చేసుకొని సుమారు రూ.50 లక్షల వరకు కాజేసిన ఉదంతం ఏటూరునాగారంలోని డివిజన్ అటవీశాఖ కార్యాలయంలో వెలుగు చూసింది. కూలీల ఖాతాల్లో జమ చేసిన తునికాకు బోనస్ డబ్బులను అధికారులే మింగేసి ఇప్పుడేమో తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తుండడంతో అమాయక కూలీలపై కేసుల ఉచ్చు బిగుస్తోంది. తునికాకు బోనస్ డబ్బుల అవకతవకలపై శాఖాపరమైన విచారణ జరిపిన అటవీశాఖ ఉన్నతాధికారులు డబ్బులు మింగిన అసలు దొంగలను వదిలేసి కూలీలపై కేసులు నమోదు చేయడంతో అమాయకులు కోర్టు మెట్లెక్కే పరిస్థితి నెలకొంది.


ఏటూరునాగారంలోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం

బోనస్ డబ్బుల్లో భారీగా అవకతవకలు

అటవీ గ్రామాల్లో ప్రతియేటా వేసవిలో ప్రజలు తునికాకు సేకరణను చేపడుతుంటారు. తునికాకు సేకరణ అటవీశాఖ పర్యవేక్షణలోనే జరుగుతుంది. కూలీలకు తునికాకు డబ్బులను చెల్లించిన అనంతరం రెండు, మూడేళ్లకు గానూ వాటికి సంబంధించిన బోనస్ డబ్బులను కూలీలకు అందచేస్తారు. ఈ ప్రక్రియ అటవీశాఖ ఆధ్వర్యంలోనే జరుగుతుంది. కూలీల వివరాలను తీసుకొని అటవీ శాఖాధికారులు వారి ఖాతాల్లోకి బోనస్ డబ్బులను జమ చేస్తారు. ఈ క్రమంలో అటవీ శాఖాధికారులు తునికాకు సేకరణకు పోని అటవీశాఖలో కూలీలుగా పనిచేసే కొందరి బ్యాంకు ఖాతాలను తీసుకొని వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. డబ్బులు ఖాతాల్లో పడిన వెంటనే సదరు అధికారులు మీ ఖాతాల్లో డబ్బులు పడ్డాయని వాటిని తీసుకొచ్చి ఇవ్వాలని అడగడంతో అమాయకులైన కూలీలు ఆ డబ్బులను తీసుకొచ్చి సదరు అధికారులకు అందచేస్తారు. గత రెండేళ్లుగా తునికాకు బోనస్ డబ్బుల్లో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్ కార్యాలయాల్లో తునికాకు బోనస్ డబ్బుల కుంభకోణం వెలుగు చూస్తోంది. శాఖాపరమైన విచారణ చేపడుతున్న అధికారులకు దిమ్మతిరిగే నిజాలు వెల్లడవుతుండడంతో ఉన్నతాధికారులు విస్తు పోతున్నారు. లక్షలాది రూపాయలను అటవీ శాఖాధికారులే కూలీల ఖాతాల్లోకి జమ చేసుకొని అట్టి డబ్బులను మిగేశారు. ఇప్పటికే కొందరు అధికారులు శాఖ పరువు పోతుందని భావించి రహస్యంగా సెటిల్‌మెంట్లు చేసినట్లు సమాచారం. పలు డివిజన్లలో ఇదే పరిస్థితి నెలకొనగా ఆ విషయాలను బయటికి పొక్కకుండా అవినీతికి పాల్పడిన అధికారులను వదిలేసి అమాయక కూలీలను బలి చేస్తున్నారు.

ఓ అధికారి అవినీతి.. బట్టబయలు

ఏటూరునాగారం అటవీశాఖ డివిజన్ పరిధిలో ఓ రేంజ్‌లో గతంలో పనిచేసిన ఓ ఎఫ్ఆర్వో అవినీతి బాగోతం బట్టబయలైంది. 2023 తునికాకు బోనస్ డబ్బులను కాజేసిన వ్యవహారం పోలీసుస్టేషన్ మెట్లెక్కడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు అధికారి రేంజ్ పరిధిలో పనిచేసే కొందరి కూలీల వ్యక్తిగత ఖాతాలను తీసుకొని వారి ఖాతాల్లో భారీగా బోనస్ డబ్బులను జమ చేశారు. జమ చేసిన బోనస్ డబ్బులను కూలీల వద్ద నుంచి తీసుకున్నారు. ఈ విషయం అటవీశాఖ ఉన్నతాధికా రులకు తెలియడంతో శాఖాపరమైన విచారణ చేపట్టారు. కానీ, కూలీల వద్ద నుంచి డబ్బులు తీసుకున్న అధికారిని వదిలేసిన అధికారులు సాక్ష్యాలు లేవంటూ ఖాతాల్లో పడ్డ కూలీలపై కేసులు పెట్టడం జరిగింది. అస లు డబ్బులు ఎక్కడివో కూడా తెలియని కూలీలు జైలు మెట్లెక్కే పరిస్థితి నెలకొంది. డబ్బులను కాజేసిన సదరు అధికారిపై ఎలాంటి చర్యలు, విచారణ కానీ జరపకుండా కూలీలపై కేసులు పెట్టడం, ఖాతాల్లో డబ్బులు పడ్డా యన్నా ఒకే నెపంతో కేసులు పెట్టడం దారుణమని బాధితులు వాపోతున్నారు.

అమాయక కూలీలు బలి..

ఓ రేంజ్ ఆఫీసర్ చేసిన అవినీతి బాగోతానికి అమాయక కూలీలు బలి కానున్నారు. రేంజ్ అధికారి కింద పనిచేసే కూలీలు ఆ అధికారి అడిగాడని వారి బ్యాంకు ఖాతాలను ఇవ్వడమే వారికి శాపంగా మారింది. బ్యాంకు ఖాతాలు తీసుకున్న అధికారి, వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసిన కంప్యూటర్ ఆపరేటరే అవకతవకలకు పాల్పడినప్పటికీ ఏమీ తెలియని కూలీలను బలి పశువులను చేశారు. విచారణ చేపట్టిన ఉన్నతాధికారులకు సైతం అవినీతికి పాల్పడింది అధికారి అని తెలిసి కూడా ఆయన ఎలాంటి శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోలేని దుస్థితి అటవీశాఖ ఉన్నతాధికారులది. కూలీల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది ఆ అధికారే... కూలీల వద్ద నుంచి డబ్బులు తీసుకుంది ఆ అధికారే. కానీ, ఎలాంటి సాక్ష్యాధారాలు లేవంటూ అధికారిని వదిలేసి అభం శుభం తెలియని నిరుపేద కూలీలపై కేసులు పెట్టి జైలు పంపేందుకు సిద్ధమయ్యారు. తమకేమీ తెలియదని అటవీ శాఖాధికారులకు మొరపెట్టుకున్న సార్ అడిగిన వెంటనే బ్యాంకు ఖాతా నంబర్లు ఇవ్వడం, డబ్బులు పడ్డ వెంటనే ఆ డబ్బులను మా సార్‌కే ఇవ్వడం జరిగిందని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పునరాలోచించి తమపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొని అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు వాపోతున్నారు.

బీసీల బిల్లును ఆమోదించి ఆత్మగౌరవాన్ని కాపాడారు..

పెద్దవంగర, మార్చి19 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగరలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత ప్రాధాన్యత కల్పించిందన్నారు.


సీఎం రేవంత్, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో నాయకులు రంగు మురళి, ముత్యాల పూర్ణచందర్, అనపురం శ్రీనివాస్, జాని, చిలుక దేవేంద్ర, బీసు హరికృష్ణ, వినోద్, రామ్‌చరణ్, లింగమూర్తి, వెంకన్న, సత్యం, జలాల్‌వొద్దిన్, ఆంజయ్య, సోయనర్సయ్య, యాకన్న, సోమన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఎండుతున్న వరి పొలాలు

లబోదిబోమంటున్న రైతులు


ఎండిన పొలాన్ని చూపిస్తున్న గిరిజన రైతు కేవల్య నాయక్

దంతాలపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ఎండలు మండుతున్నాయి.. పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు లేక పొలాలు ఎండుతున్నాయి. దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల, గున్నేపల్లి, ఆగపేట శివారులో ఎస్సారెస్పీ కాలువలు లేవు. బావుల్లో ఉన్న కొద్ది నీళ్లను చూసి సాగు చేసిన వివిధ పంటలు పూర్తిగా ఎండుతున్నాయంటూ రైతులు లబోదిబోమంటున్నారు. బుధవారం గున్నేపల్లి స్టేజీ శివారు మీదుగా ఆగపేటకు వెళ్లే ఫార్మేషన్ రోడ్డు ఇరువైపుల సాగులో ఉన్న వరి, మొక్కజొన్న ఎండుతుండడంతో గిరిజన రైతులు గుగులోత్ కేవల్యానాయక్, కమల్ తమ ఎండిన వరి పంటలను చూపిస్తూ కంటతడిపెట్టారు. గతంలో 60 డీబీఎం నుంచి కుమ్మరికుంట్లకు వెళ్లే కెనాల్ మంజూరై ఆగిపోయిందన్నారు. వెంటనే కెనాల్ పనులు పునఃప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

నేడు కాళేశ్వరానికి ప్రిన్సిపల్ సెక్రటరీ

మహదేవపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో పుష్కరాల పనుల పురోగతిని పరిశీలించేందుకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ గురువారం కాళేశ్వరం రానున్నారు. ఉదయం 10.30 గంటలకు కాళేశ్వర ఆలయ ఈవో కార్యాలయంలో జరిగే సమావేశంలో ఆమె పాల్గొంటారు. అనంతరం పనుల పురోగతిని పరిశీలిస్తారు. ఆమెతో పాటు దేవాదాయ కమిషనర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రానున్న ట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నేడు బయ్యారంలో మంత్రి పర్యటన

బయ్యారం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గురువారం మంత్రి సీతక్క పర్యటించనున్నారు. తొలుత లక్ష్మీనరసింహాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేయనున్నారు. కోడిపుంజుల తండా నుంచి వినోభానగర్ గ్రామం వరకు నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకూ శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కోటగడ్డ నుంచి బయ్యారం వరకు నిర్మించిన బీటీ రహదారిని ప్రారంభించనున్నారు. అదే విధంగా మొట్లతిమ్మాపురం గ్రామ సమీప వట్టివాగుపై నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించనున్నారు. మంత్రివెంట స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొననున్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మహబూబాబాద్ రూరల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామశివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై దీపికరెడ్డి బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. జమాండ్లపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ మున్నేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను రెడ్యాల సమీపంలోని గ్రామాలకు తరలిస్తున్నారని చెప్పారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసి డ్రైవర్ రాజేష్, యజమాని శ్రీధర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు

తొర్రూరు రూరల్ (మహబూబాబాద్ జిల్లా), మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ.. పాఠశాలకు ఆలస్యంగా హాజరైన ఉపాధ్యా యుడికి బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎంఈవో బుచ్చయ్య తెలిపారు. తొర్రూరు మండలం గుడిబండ తండా ఎంపీపీఎస్ పాఠశాలను ఉదయం 7.50 గంటలకు సందర్శించగా, ఇన్‌చార్జ్ హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.వినిల్ ఉదయం 8.28 గంటలకు వచ్చారు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద షోకాజ్ నోటీసు జారీచేసి ఒకరోజు వేతనం నిలి పిస్తూ డీఈవోకు సిఫారసు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

చిట్యాల, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపురంతండా గ్రామంలో ఉపాధి హామీ పనులను జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి బుధవారం పరిశీలించారు. సిబ్బంది సూచించిన కొలతల ప్రకారం పనిచేసి రోజుకు రూ.300 పొందాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున పని ప్రదేశాల్లో చలువ పందిళ్ల, ప్రథమ చికిత్స కిట్టును అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం మండలంలోని ముచినిపర్తి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు. నిబంధనలు పాటిస్తూ సకాలంలో ఇళ్లను పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వం నుంచి మంజూరైన డబ్బులను విడుతల వారీగా అందజేస్తామని తెలిపారు. ఆమె వెంట ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో రామకృష్ణ, ఏపీవో అలీం తదితరులు ఉన్నారు.


ముచినిపర్తిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

ఇంటికే సీతారాముల కల్యాణ తలంబ్రాలు

తొర్రూరు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణం తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటివద్దే అంద జేస్తున్నామని తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. బుధవారం డిపో ఆవరణలో తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ భక్తులు ఏప్రిల్ 6వ తేదీన భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ తలం బ్రాలు కావాల్సిన వారు ముందుగా బస్టాండ్‌లోని ఆర్టీసీ కార్గో వద్ద, సిబ్బంది దగ్గర రూ.151 చెల్లించి బుక్ చేసుకుంటే.. తలంబ్రాలతో పాటు ముత్యాలను కూడా అంద జేస్తామన్నారు. కార్గో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 91542 98766, 79959 05915 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత, ఎంఎఫ్ కుమార్, లాజిస్టిక్స్ ఇన్‌చార్జ్ చైతన్య, విజిలెన్స్ కానిస్టేబుల్ ప్రేమలత, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


డిపోలో బుకింగ్‌ను ప్రారంభిస్తున్న డీఎం పద్మావతి

వరంగల్ మార్కెట్ ధరలు
(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు	2233	2100
పల్లికాయ (సూక)	7200	6500
పల్లికాయ (పచ్చిది)	4450	3400
కందులు	6905	5540
పెసళ్లు	7209	4645
పత్తి	7100	5800
దీపిక	15800	15245
పసుపు (కాడి)	-	-
పసుపు (గోల)	-	-
తేజ మిర్చి	13100	9000
తేజ ఏసీ	16500	14000
వండర్‌హాట్	16000	11500
యూఎస్341	13100	9500
దేశీ	30000	25500
సింగిల్‌పట్టి	31000	28000
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం

హడలెత్తిస్తున్న పెద్దపులి


- అడవిలో నాలుగు బృందాలు తనిఖీ
- భయం గుప్పిట్లో అటవీ గ్రామాల ప్రజలు

మహదేవపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు పెద్దపులి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా అటవీ శివారు గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఒకరోజు ఈ అడవిలో ఉంటే.. మరో రోజు వేరే ప్రాంతంలో దర్శనమివ్వడం.. క్షేత్ర స్థాయిలో అటవీ అధికారులు పాదముద్రలను గుర్తించడం పరిపాటిగా మారింది. నెల రోజులుగా మహదేవపూర్, కాటారం రేంజ్ పరిధిలో రైతులు, కూలీలు, ప్రజలు పెద్దపులి భయంతో హడలిపోతున్నారు. మహదేవపూర్ శివారు, కాటారం మండలం నస్తూరుపల్లి, గూడూరు, పలుగుల, బండారుపల్లి, అన్నారం, గుండ్రాత్‌పల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తోంది. కాటారం, మహదేవపూర్ మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో అటవీశాఖ అధికారులు గత నెల రోజులుగా పెద్దపులి పాదముద్రలను గుర్తిస్తూనే ఉన్నారు. అన్నారం గ్రావిటీ కాల్వ వద కొద్దిరోజుల క్రితం గుర్తించిన పులి అడుగులు మహదేవపూర్ శివారు ప్రాంతంలో పలుగులలోనూ గుర్తించారు. మహదేవపూర్ మండల ప్రజలు పెద్దపులి భయంతో జంకుతున్నారు. నిత్యం అటవీశాఖ అధికారులు పులి కోసం అన్వేషిస్తున్నారు. కాటారం మండలం నస్తూరుపల్లి, గూడూరు, గుండ్రాతిపల్లి అడవులలో గత 30 రోజుల నుంచి మగపులి ఆడపులి కోసం సంచరిస్తోంది. ఇప్పటికే పలు సీసీ కెమెరాలు ఫారెస్టు అధికారులు బిగించినా పులి ఆనవాళ్లు తెలియడం లేదు. రోజుకో ప్రాంతంలో తిరుగుతున్నట్లు పులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. అయినప్పటికి నాలుగు బృందాలుగా ఏర్పాటై అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. సరైన జాడ దొరక్కపోవడంతో రైతులు, అడవికి వెళ్లే పశువుల కాపరులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం నస్తూరుపల్లి అడవిలో పులి పాదముద్రలను ఫారెస్టు అధికారులు గుర్తుపట్టారు. ఒకవైపు మిర్చి పంట చేతికి వచ్చినందున రైతులు పంట పొలాలకు వెళ్లక తప్పనిసరి. మరోవైపు పులి ఎప్పుడు దాడి చేస్తుందోననే భయంతో పలు గ్రామాల ప్రజలు జంకుతున్నారు. ఆదిలాబాద్ నుంచి వచ్చిన యానిమల్ ట్రాకింగ్ టీం సభ్యులు పులి పగ్ మార్క్స్‌లను పరిశీలిస్తున్నారు. మహదేవపూర్ మండలంలో పెద్దపులి తిరుగుతుందన్న వార్తతో జనం భయం గుప్పిట్లో గడుపుతున్నారు. కుంటలు, వాగులు, ఒర్రెల వద్ద పులి పాదముద్రలు గుర్తించారు. మహదేవపూర్ మండలంలో పలుగుల ఇసుక క్వారీల వైపు కూడా ఎవరూ వెళ్లడం లేదు. ఇసుక క్వారీల వైపు పులి అడుగులు ఏర్పడడంతో జనం జంకుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పంట పొలాల వద్దకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తుండగా తమ పంటలు చేతికొచ్చాయని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జత కలిసిందా..!


నస్తూరుపల్లి అడవిలో పెద్దపులి పాదముద్రలు

మహదేవపూర్ అడవుల్లో తిరిగేది మగ పులి అని.. భూపాలపల్లి శివారు అడవిలో తిరిగేది ఆడపులి పాద ముద్రలను అధికారులు గుర్తించారు. అసలు ఈ రెండు పులులు జత కలిసే తిరుగుతున్నాయా..? లేక తోడు కోసం మగపులి వచ్చిందా.. అనే విషయమై అటవీశాఖ అధికారులు విచారణ చేపడుతున్నారు. మొదటగా ఆడపులి వచ్చిందని.. ఆ తర్వాత దాన్ని వెతుక్కుంటూ మగపులి వచ్చిందనే పుకార్లు షికార్లు కొడుతున్నాయి. పులి తన వేట స్వేచ్ఛగా సాగించడానికి రోజువారిగా 60 కిలోమీటర్ల దూరం వరకు తిరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. అసలే అడవి దట్టంగా పెరగడంతో పులికి వేటకు అనుకూలంగా ఉండడం వల్లే ఇన్నిరోజులు స్థావరం ఏర్పాటు చేసుకుని ఉందని ఆయా గ్రామాల ప్రజలు వెల్లడిస్తున్నారు.



WANTED
★ Wanted Teachers to Teach Primary to 10th, MaharshiVidyalaya CBSE School Mahahubabad. Contact : 8106111804, 9492910579
AJW-226099

WANTED
★ Wanted Female Marketing Executive's for a Reputed Pvt.Ltd Company, Salary : 12,000-20,000 Quali:- Inter/Degree, Age : 24 to 30 Contact : 7660009009, 7036229903
AJW-217369

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సంప్రదించు:8247771016, 8247771525
AJM-12932

WANTED
★ హన్మకొండ లోని ప్రముఖ కో-ఆపరేటివ్ బ్యాంకు నందు పనిచేయుటకు బ్యాంకింగ్ రంగంలో అనుభవం గల Accountants, Cashier, Service Managers, Gold Loan సెక్షన్ ఉద్యోగులు (యువతీ / యువకులు) కావలెను. Age : 25-31. అర్హత : డిగ్రీ / M.B.A. సంప్రదించు: 9441863251.
AJW-226248

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం : 12,000 -16,000. సంప్రదించు: 8688072125
AJW-217370

బిజినెస్ అవకాశం
★ నెట్‌వర్క్ లీడర్స్‌కు మంచి అవకాశం ఎలక్ట్రికల్ మోటార్స్, 2వీలర్స్ బుకింగ్‌చేస్తూ, టీమ్ వర్క్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. లోన్ సదుపాయం కలదు. సంప్ర :సెల్ : 9959974159
AJM-12933

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

PLOTS FOR SALE
★ ములుగు రోడ్ దగ్గరలో ఉన్న ఆరేపల్లి NSR & ప్రతిమ హాస్పిటల్ దగ్గరలో మరియు పరిసర ప్రాంతంలో 30 కిలోమీటర్స్ లోపు ప్లాట్స్ మరియు వ్యవసాయ భూములు, ఇండ్లు, అపార్ట్మెంట్స్ అమ్మబడును/కొనబడును. సంప్రదించు: 9281141001
AJW-4068

FOR SALE
★ An Reputed Book Stall and xerox Shop for Sale. Near Nayeemnagar, Opposite to police Head Quarters, Hanamkonda. Contact : 8074797209
AJW-226245

VEHICLE FOR SALE
★ AP20TB 9699, Ashok Leyland 3116 1L Model 2012 వాహనము ది. 24-03-2025న ఉదయం గం. 10-30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్ ✆ 76 800 69682, 88863 24747
AJB-1468

CHANGE OF NAME
★ I, KANKAR RAJANI (Old Name) H.No: 30-7-137/1, Near Hanuman Temple, Madikonda, Kazipet, Hanumakonda, Dist : 506142, T.S., Have Change my Name as THOUTIREDDY RAJANI (New Name), D/o, THOUTIREDDY DEVENDER REDDY in all my Records.
AJW-226250

CHANGE OF NAME
★ I, RAJITHA REDDY (Old Name), H.No : 2-4-612/1, Ramnagar, Hanumakonda, T.G. Have Changed my Name from RAJITHA REDDY to RAJITHA ORUGANTI (New Name), W/o. GOVARDHAN REDDY ORUGANTI in all my Records
AJW-226249

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

నీటి పారుదలకు పెద్దపీట

(5వ పేజీ తరువాయి)

మోడికుంట వాగు అభివృద్ధికి రూ.99.50 కోట్లు ఇచ్చారు. కాగా బడ్జెట్‌లో పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి పద్దు కింద రూ.10వేల కోట్లను కేటాయించగా.. దానిలో నుంచి వరంగల్ నగరంలో రూ.4,170కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రెయినేజీకి తొలివిడతగా రూ.2500కోట్ల వరకు నిధుల కేటాయింపు జరగవచ్చునని భావిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ నగర సమాగ్రాభివృద్ధికి రూ.6500కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలపైనేకాకుండా మూడు రోజుల క్రితం స్టేషన్‌ఘనపూర్‌లో జరిగిన బహిరంగ సభలో కూడా ప్రకటించారు ఈ దృష్ట్యా పట్టణాభివృద్ధికి నిర్దేశించిన పద్దుల నుంచి నిధులు పెద్దమొత్తంలో వచ్చే అవకాశాలున్నట్లు అంచనా వేస్తున్నారు. కాగా వరంగల్ నగరంలో మెట్రో రైల్, ఐటీ పార్క్, విస్తరణకు కూడా నిధుల ఊసే లేదు. మడికొండ, కొడకండ్ల చేనేత పార్కులు, స్టేషన్‌ఘనపూర్‌లో లెదర్ పార్క్‌నకు సంబంధించిన నిధుల ప్రస్తావన కూడా లేదు. కాళేశ్వరం, దేవాదుల, ఎస్‌ఆర్‌ఎస్‌పి, గుండ్లవాగు ప్రాజెక్టులకు, రామప్ప, పాకాల సరస్సులకు బడ్జెట్‌లో కొంత మేరకు నిధులు కేటాయించడం పట్ల రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇక కాళేశ్వరం టూరిజం సర్క్యూట్‌కు రూ. 10 కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ 50 కోట్లు, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు కలిపి రూ 41 కోట్లు, కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీకి రూ. 20కోట్లు, వరంగల్ మహానగర పాలక సంస్థకు రూ.50కోట్లు, వరంగల్ స్మార్ట్ సిటీ పథకం కింద రూ. 170.09 కోట్లు, అమృత్ పథకం కింద రూ. 154.84 కోట్లు కేటాయించారు.

టైర్ టు సిటీస్

ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో వరంగల్‌ను ఎడ్యుకేషన్, హెల్త్, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటుగా టుటైర్ సిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించడం కాస్త ఊరట కలిగించింది. నిజామాబాద్, ఖమ్మంతో పాటు వరంగల్‌ను టూ టైర్ సిటీలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటోందని, రానున్న రోజుల్లో ఈ దిశగా మరిన్ని ప్రణాళికలను అమలు చేయనున్నట్లు చెప్పారు.

ఇండస్ట్రియల్ కారిడార్

గత బడ్జెట్‌లోలాగానే ఈ సారి కూడా హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ గురించి మరోసారి ప్రస్తావించారు. జాతీయ రహదారి-163కు ఇరు పక్కల వ్యూహాత్మక గ్రోత్ కారిడార్‌ను ఏర్పాటు చేయడం వల్ల పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయనీ, ప్రాంతీయ పారిశ్రామికీకరణకు ఊతం లభిస్తుందన్నారు.

యువతకు చేయూత

రాజీవ్ యువ వికాసం పథకం కింద బడ్జెట్‌లో రూ.6వేల కోట్లు కేటాయించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు రుణ సహాయం లభించే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 13లక్షల మంది యువత ఉండగా వీరిలో సుమారు 91వేల మందికి ఈ పథకం కింద లబ్ధి చేకూరనుంది. రాజీవ్ యువ వికాసంపై ఉమ్మడి జిల్లా యువత పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నది. యూనిట్ల ఏర్పాటుకు రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు ఆర్థిక సాయం లభించనుంది.

అంగన్వాడీ పోస్టుల భర్తీ

14వేలకు పైగా అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు చేసిన ప్రకటనతో ఉమ్మడి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు మంచిరోజులు రానున్నాయని ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో 435 అంగన్వాడీ కార్యకర్తలు, 400 ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి ప్రస్తావించినట్లుభర్తీ జరిగితే ఉమ్మడి జిల్లాకు లబ్ధి చేకూరుతుంది. అంగన్వాడీ టీచర్లు, ఆయాల కొరత తీరుతుంది. అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడుతుంది.

వ్యవసాయానికి ప్రాధాన్యం

బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్ద పీట వేయడంతో ఉమ్మడి జిల్లాలోని రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. వ్యవసాయానికి బడ్జెట్‌లో రూ.24,439కోట్లు, రైతు భరోసాకు రూ.18వేల కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో 11 లక్షల మందికిపైగా రైతులు ఉన్నారు. పది లక్షల ఎకరాలకు పైగా పంటలు సాగవుతున్నాయి.

పంచాయతీరాజ్‌కు భారీగా నిధులు

బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి కూడా భారీగా రూ.31,605కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రానున్న గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జరిపిన ఈ కేటాయింపుల వల్ల ఉమ్మడి జిల్లాలోని 1,680 గ్రామ పంచాయతీలకు ప్రయోజనం చేకూరనుంది. నిధులు లేక నీరసించిపోతున్న పంచాయతీలకు ఈ కేటాయింపులు కొంత ఊరటనివ్వనున్నట్లు భావిస్తున్నారు.

సంక్షేమ రంగానికి ఊతం

బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ఊతమిచ్చారు. పెద్ద మొత్తంలో నిధుల కేటాయింపును ప్రతిపాదించారు. ఎస్సీ సంక్షేమానికి రూ. 40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమానికి గతంలో ఎప్పుడూ లేనంతగా రూ.11,405 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,591కోట్లను కేటాయించారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఆర్థికంగా, సంక్షేమ పరంగా లబ్ధి చేకూరనున్నట్లు అంచనా.

చేనేత రంగానికి మొండి చేయి

చేనేత రంగానికి సర్కార్ మొండి చేయి చూపింది. బడ్జెట్‌లో రూ.371 కోట్లను మాత్రమే విదిల్చింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10వేలకుపైగా చేనేత కుటుంబాలున్నాయి. చేనేత కార్మికుల సంక్షేమానికి ఇటీవలే పలు పథకాలను ప్రకటించిన ప్రభుత్వం వాటి అమలుకు అవసరమైన నిధుల కేటాయింపులో మాత్రం పిసినారితనం ప్రదర్శించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున 12అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచడం, పోటీ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయడం, వివిధ ఉద్యోగాలకు వారు సమర్థవంతంగా పోటీ పడేట్లు తీర్చిదిద్దడం ఈనాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు ఉద్దేశ్యం.

ఇంటగ్రేటెడ్ స్కూళ్లు

విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని తీసకువచ్చిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 58 యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నది. భట్టి బడ్జెట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ కులమతాలలకు సంబంధం లేకుండా ఈ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో భోదన ఉండనున్నదన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ఈ లెక్కన ఉమ్మడి వరంగల్ జిల్లాలో త్వరలో అన్ని హంగులతో కూడిన 12 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు ఏర్పాటు కానున్నాయి.




ఎత్తిపోస్తున్న దేవాదుల నీరు (ఫైల్)

మేనిఫెస్టోలోని హామీలకు ఆమడదూరంగా..



విద్యాశాఖకు గతేడాది కంటే 0.20శాతం కేటాయింపులు తగ్గాయి. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం హామీకి ఆమడ దూరంలో కేటాయింపులున్నాయి. ఈ ఏడాది రూ.3,04,965 కోట్ల బడ్జెట్‌లో.. విద్యకు కేటాయించింది 23,108 కోట్లు(7.57శాతం)మాత్రమే. గతేడాది రూ.274,058కోట్లలో.. విద్యకు కేటాయించింది 21,292కోట్లు(7.77శాతం). అంకెల్లో రూ.1,816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గతేడాది కంటే తగ్గింది. విద్యాశాఖలో ఉన్న 26,067 పాఠశాలలకు గాలికొదిలేసి రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి.

- పి.చంద్రశేఖర్‌రావు, టీఎస్‌యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు



కాంగ్రెస్ మేనిఫెస్టో బుట్ట దాఖలు



ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 7.57శాతం నిధులతో రూ.23,108కోట్లు మాత్రమే కేటాయించడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా నిరసిస్తుంది. కొఠారి కమిషన్ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 30శాతం నిధులు కేటాయించాలని చేసిన సిఫారసులు అమలు చేయలేకపోయినా, కనీసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామన్న హామీని ఈసారి కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదు. అభివృద్ధికి మూలం విద్యారంగం అని చెబుతూనే నిధులు కేటాయించకపోవడం పాలకుల డొల్లతనానికి నిదర్శనం. ఈ కేటాయింపులు విద్యను ప్రైవేటుపరం చేయడానికి పాలకుల పన్నాగంగా

- డి.శ్రీనివాస్, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే..

బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా.. విపక్షాలు, సంఘాలు మాత్రం ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అంటూ పెదవివిరుస్తున్నాయి. అంకెల గారడీ తప్ప ఒరిగిందేమీ లేదని ఆయా పార్టీలు, సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్



ఇది ప్రజా, రైతు వ్యతిరేక బడ్జెట్. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో రైతులకు మొండి చేయి చూపింది. వ్యవసాయ బడ్జెట్‌ను తగ్గించింది. రైతుబీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు నిధులు పూర్తి స్థాయిలో కేటాయించలేదు. ఈ బడ్జెట్‌తో ఆరు గ్యారెంటీల అమలు అసాధ్యం. మహిళలకు ఇస్తామన్న రూ.2500 పథకానికి నిధులు కేటాయించలేదు. నిరుద్యోగ భృతి ఊసేలేదు. తులం బంగారంపై స్పష్టతలేదు. మొత్తంగా ఇది రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టేవిధంగా ఉంది.

- పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే

నగరాభివృద్ధికి నిధులు శూన్యం



రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్ నగరాభివృద్ధితో పాటు విద్య, వైద్య, వ్యవసాయం, గృహనిర్మాణ రంగాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి సక్రమంగా నిధులు కేటాయించక పోవడం దురదృష్టకరం. ఎన్నికల హామీలకు బడ్జెట్‌కు ఎలాంటి పొంతన లేదు. వరంగల్ మహానగరంలో అండర్ డ్రెయినేజీకి నిధులు, మామునూర్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి, నిధులపై స్పష్టత లేదు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500 ఇస్తామన్న ప్రభుత్వం.. ఆ పథకానికి నిధులు అందించకుండా కేవలం రూ.4వేల కోట్లు కేటాయించారు. 30లక్షల కుటుంబాలు ఇళ్లు లేని వారుండగా, కేవలం 4,50లక్షల మందికి మాత్రమే ఇండ్లు ఇవ్వడానికి ప్రతిపాదనలు పెట్టారన్నారు. రేషన్‌కార్డుల ద్వారా పేదలకు 14రకాల సరుకులు ఇచ్చేందుకు కేటాయింపు లేదన్నారు.

- ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి

అన్ని రంగాలకు అరకొర నిధులే...



కాంగ్రెస్ సర్కారు బడ్జెట్‌లో అన్ని రంగాలకు అరకొర నిధులే కేటాయించింది. గొప్పలు తప్ప హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. హామీలకు బడ్జెట్‌లో నీళ్లు వదిలారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేరుగొప్ప... ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది. ఆర్భాటమే తప్ప ఆచరణ లేదు. వ్యవసాయం, నీటిపారుదల, విద్య, వైద్యం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు చేయలేదు. ఈ బడ్జెట్ ఏ విధంగానూ రాష్ట్రాభివృద్ధికి దోహదపడేదిగా లేదు.

- ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

అంకెల గారడీగా రాష్ట్ర బడ్జెట్



రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీగా ఉంది. మౌళిక రంగాలను విస్మరించిన ఈ బడ్జెట్‌లో కేటాయింపులు అంకెల్లో పెంచి చూపడం వల్ల అదనపు ప్రయోజనం ఏమి లేదు. రూ.3లక్షల20వేలకోట్ల వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలు పరిష్కారానికి సరిపోవు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ బాట లోనే కాంగ్రెస్ కూడా కేటాయింపుల సంఖ్యలు, అంకెల్లో మాత్రమే తేడా చూపుతోంది. గ్రామీణా, పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అందని ద్రాక్షలా మారిందన్నారు.

- కొత్తపల్లి రవి, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మానుకోట జిల్లా సహాయ కార్యదర్శి

ముస్లిం మైనారిటీలకు బడ్జెట్‌లో రూ.3వేల కోట్లు

- రాజీవ్ యువ వికాస్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత
- రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడి
- ములుగులో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3వేల కోట్లను కేటాయించడం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం సాయంత్రం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఉపవాసదీక్ష విరమించారు. వారితో కలిసి విందు చేసిన సీతక్క మతపెద్దలకు ఖర్జూర తినిపించారు. 500 మంది ముస్లిం విద్యార్థులు విదేశాలలో చదువుకునేందుకు ప్రభుత్వం ఓవర్సీస్ పథకం ద్వారా ఆర్థిక సాయం చేసిందన్నారు. పేద లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాస్, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యతనిస్తామని, అర్హులకు రుణాలు, ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలో షాదీఖానా నిర్మాణాన్ని త్వరలో చేపడుతామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమగ్రత, హక్కులను కాపాడేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు కృషి చేస్తోందన్నారు. ముస్లింలు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

మతసామరస్యంతో అందరూ మెలగాలని, అన్నదమ్ముల్లా కలిసి ఉంటూ సంప్రదాయాలు, విశ్వాసాలను పరిరక్షించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్.దివా కర, ఎస్పీ శబరీశ్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయానికి మొండి చేయి

వరంగల్ కల్చరల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : బడ్జెట్‌లో వరంగ ల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింది. దేశంలోనే రెండో మాడవీధులు గల దేవాలయంగా తీర్చిదిద్దాలని, ఆలయానికి రాజగోపురాలను నిర్మించాలని, భద్రకాళి చెరువులో ఐల్యాండ్ నిర్మించాలని భావించి కుడా ఆధ్వర్యంలో ప్రభుత్వం రూ. 30కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. వాటితో పాటు కార్యాలయం, అన్నదాన సత్రం ఇతర నిర్మాణాలకు దాదాపు రూ.50కోట్ల పైచిలుకు నిధులు అవసరం అని బడ్జెట్ అంచనాలు కూడా రూపొందించారు. కానీ రోజురోజుకూ ఖర్చు పెరుగుతుండడంతో కేటాయించిన నిధులతో పనులు పూర్తయ్యే పరిస్థితి కనబడడం లేదు. బుధవారం రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం దేవాదాయ శాఖకు రూ.190 కోట్లు కేటాయించగా అందులో భద్రకాళి ఆలయానికి మొండిచేయి చూపారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

హనుమకొండ టౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్‌ఎస్‌ఎస్) యాక్ట్ అమలులో ఉంటుందని బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పరీక్షల సందర్భంగా 500 మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైక్‌లు, డీజేలతో ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఇంటర్నెట్ సెంటర్ జిరాక్స్ షాపులు మూసి వేయాలని సూచించారు. వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

లస్కర్ల నియామకం ఇప్పట్లో లేనట్టే?

- చేతులెత్తేసిన నీటిపారుదల శాఖ అధికారులు
- ఎమ్మెల్యేల ఒత్తిడితో నిలిచిపోయిన నియామకాలు

హనుమకొండ టౌన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి కాల్వలు, చెరువుల తూములు పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ఆయా గ్రామాల నుంచి లస్కర్లను నియమించేందుకు రెండు నెలల కిందట జీవో జారీ చేసింది. ఈ నియామక ప్రక్రియను హనుమకొండలోని చింతగట్టు నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. 225 పోస్టులకు గాను ఇప్పటి వరకు 4500 పై చిలుకు దరఖాస్తులు వచ్చినట్లు నీటి పారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.

చేతులెత్తేసిన అధికారులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలో మొత్తం 225 లస్కర్ల నియామకానికి దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు వారి అనుచరుల కోసం తమ లెటర్ ప్యాడ్‌ల ద్వారా రెఫరెన్స్ చేయడంతో అధికారులపై ఒత్తిడి పెరిగిందని, ఎటూ తేల్చలేక నియామకాలను నిలిపివేసినట్లు సర్కిల్‌లోని ప్రధాన కార్యాలయ అధికారులు తెలిపారు. ఒకవైపు అధికార పార్టీ ఒత్తిడి, మరో వైపు ఉద్యోగుల సంబంధించిన వారికి నియమించాలని ఒత్తిడి పెరగడంతో ఈ నియామకాలను చేపట్టడం లేదని అధికారులు చెబుతున్నారు.

అధికారులు - ప్రజా ప్రతినిధులు

లస్కర్ల నియామకంలో అధికారులు వర్సెస్ స్థానిక ప్రజా ప్రతినిధులుగా మారింది. ఒకరికంటే ఒకరికి తాము చెప్పిన వారినే లస్కర్లుగా నియమించాలని కొంత మంది ఎమ్మెల్యేలు అధికారులకు అల్టిమేటం జారీ చేయడంతో అధికారులు ఎమ్మెల్యేలు చెప్పిన వారిని నియమించుకుంటే భవిష్యత్తులో పనులు చేయడం కష్టతరమవుతుందని తాత్కాలికంగా లస్కర్ల నియామకంలో తలదూర్చడం లేదని అధికారులు చెబుతున్నారు.

దరఖాస్తుదారుల ఆందోళన

లస్కర్ల నియామకం కోసం ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివి రెండు నెలలుగా దరఖాస్తు చేసి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారుల నుంచి స్పష్టమైన నిర్ణయం తెలుపకపోవడంతో ఎదురు చూస్తున్నట్లు నిరుద్యోగులు చెబుతున్నారు. ఆలస్యమైన కొద్ది కొంత మంది బ్రోకర్లకు నిరుద్యోగులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అర్హులైన వారిని గుర్తించి ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాల్వలపై పర్యవేక్షణ కోసం వెంటనే నియామకాలు చేపట్టాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

జనహితమే వారి అభిమతం..

- సోషల్ మీడియా గ్రూప్ వేదికగా సామాజిక సేవా కార్యక్రమాలు
- ఆపన్నులకు అండగా సనాతన హిందూ సేవా సమితి
- నెలనెలా చందాలు వేసుకుంటూ చేయూతనందిస్తున్న సభ్యులు

కరీమాబాద్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): జనహితమే తమ అభిమతంగా ఓ సోషల్ మీడిగా గ్రూప్ వేదికగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ.. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు 'సనాతన హిందూ సేవా సమితి' సభ్యులు. నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన విద్యాసాగర్-స్వరాజ్యం దంపతుల చిన్న కుమారుడైన నగేష్ మొదటి నుంచి సేవా గుణం కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఓ ఎలక్ట్రికల్ గూడ్స్ ఏజెన్సీని నిర్వహించే ఆయన తనకు వచ్చే ఆదాయంలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంటారు. ఇలా 2010 నుంచి తన స్వంత ఖర్చులతో పలువురికి సాయం చేస్తున్నారు. వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, మజ్జిగ పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానాలు, పర్వదినాల్లో ప్రసాదాల వితరణ, అనారోగ్యంతో ఉన్న వారికి ఆర్థిక చేయూత, ఇబ్బందుల్లో ఉన్న వారికి నిత్యవసర సరుకులు అందించేవారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా వేదికగా ఆయన సామాజిక సేవకు పిలుపునిచ్చారు. సామాజిక సేవ చేయాలన్న ఆసక్తి ఉన్న వారు తనతో చేతులు కలపొచ్చని సమాచారమిచ్చారు. ఈ క్రమంలో ఆయనతో కలిసి పనిచేసేందుకు పలువురు ముందుకు వచ్చారు. ప్రతి నెల మా వంతుగా తోచిన సహాయాన్ని పేదల సహాయార్థం అందజేస్తామని నగరానికి చెందిన మిట్టపెల్లి వేణు, అనుమాండ్ల రాజేందర్, మండల లక్ష్మణ్, అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేష్.. నగేష్‌కు తోడయ్యారు. అలా 'సనాతన హిందూ సేవా సమితి' పేరుతో సోషల్ మీడియా వేదికగా గ్రూపు ఏర్పడింది. 2024 సెప్టెంబరు 10న తాళ్లపల్లి నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ గ్రూపు ద్వారా చేసే పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఆయా ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. దాంతో మరికొంత మంది ఆ గ్రూపులో సభ్యులుగా చేరి వారి సేవా భావాన్ని చాటుకోవడం ప్రారంభించారు. ప్రస్తుతం సనాతన హిందూ సేవా సమితి వ్యవస్థాపకుడిగా తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడిగా మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడిగా అనుమాండ్ల రాజేందర్, కోశాధికారిగా మండల లక్ష్మణ్, సలహాదారులుగా అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేష్‌తో పాటుపలువురు సభ్యులుగా కొనసాగుతూ సేవలు అందిస్తున్నారు.

విరాళాలతోనే సేవా కార్యక్రమాల నిర్వహణ...

సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలతోనే సేవా కార్యక్రమాలనునిర్వహిస్తున్నారు. రూ.100నుంచి మొదలు రూ.1000 వరకు ఎవరి ఆర్థిక స్థితిని బట్టి వారు ప్రతి నెల విరాళాలు చెల్లిస్తున్నారు. కేవలం ఆరుగురు సభ్యులతో ప్రారంభమైన ఈ సనాతన హిందూ సేవా సమితి గ్రూపులో ప్రస్తుతం 230 మంది సభ్యులున్నారు. నెలకు సుమారు రూ.35వేల విరాళాలు సమకూరుతుండగా.. వాటితో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ విరాళాల సొమ్మును ఎలా వినియోగించామనే లెక్కలను నెల చివరలో గ్రూపులో పెట్టి తమ పారదర్శకతను చాటుతున్నారు. ఈ సేవా సమితి స్థాపించిన ఆరు నెలల వ్యవధిలో సుమారు 40కిపైగా పలు సామాజికసేవా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే డ్రగ్స్ నివారణ కోసం ఇటీవల వరంగల్ నార్కోటిక్, వరంగల్ పోలీసు శాఖ, జర్నలిస్టుల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కే రన్ కార్యక్రమంలో తమ సభ్యులతో పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. నగరంలోనే కాకుండా జనగామ, ములుగు, ఏటూరు నాగారం, ఉప్పల్ కమలాపూర్, పర్వతగిరి, ఐనవోలు, ఇలా పలు ప్రాంతాల్లో తమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇబ్బందుల్లో ఉన్నవారి గురించి తమ గ్రూపు సభ్యుల్లో ఎవరికి సమాచారం అందినా వెంటనే సాయం అందిస్తున్నారు. కొన్ని పేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, రోడ్డు ప్రమాదాల్లో గాయాలైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం లాంటివి కూడా చేస్తున్నారు.



సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు సరుకులను అందిస్తున్న కమిటీ సభ్యులు

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం..



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు ఇచ్చే చేయూతతో వారి కళ్లలో కనిపించే ఆనందంతో మనసుకు సంతృప్తి. సాయం పొందిన పేదవారి కళ్లలో కనిపించే ఆనందానికి వెల కట్టలేం. ప్రతీ ఒకరు ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయపడే గుణాన్ని కలిగి ఉండాలి. అప్పుడే నిస్వార్థ సమాజం రూపుదిద్దుకుంటుంది.

- తాళ్లపల్లి నగేష్, సనాతన హిందూ సేవా సమితి వ్యవస్థాపకుడు

పారదర్శకంగా సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే

రేగొండ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్హులైన 38 మందికి 12లక్షల 50వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలనలో 5లక్షల ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనని అన్నారు. అత్యవసరం ఉన్న పేదలకు ముందే ఎన్‌వోసీ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. భూపాలపల్లిలో అని రకాల వైద్యసేవలతో సహా మిగిలిన పోస్టులను కూడా భర్తీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేతారావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టన్న, మండల పార్టీ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పున్నం రవి, పట్టెం శంకర్, వీరబ్రహ్మం, కిరణ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గుడులకు చేరిన వనదేవతలు

మంగపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధి గిరిజన గ్రామమైన తిమ్మాపురంలో ముసలమ్మ తల్లి, సమ్మక్క-సారలమ్మ దేవతలు గుడులకు చేరాయి. జాతరలో రెండో రోజైన బుధవారం దేవరబాల కొమరం రామయ్య గుడులను గోదావరి జలాలతో శుద్ధిచేసి అలంకరించారు. ములసమ్మ గుట్టకు ఆదివాసీ కులపెద్దలు మహిళలతో సన్నాయి, వాయిద్యాలతో వెళ్లారు. ముసలమ్మ గుట్టవద్ద చెట్లకు పూజలు చేసి వనదేవతలైన ముసలమ్మ, సమ్మక్క-సారలమ్మలతో పాటు పోతురాజు ఇతర వనదేవతలను నృత్యాలతో తోడ్కొని వచ్చి గుడులలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దింసా నృత్యాలతో కత్తిగూడెం శివారులో గల గోదావరికి ఊరేగింపుగా తీసుకెళ్లి గంగ స్నానాలు చేయించారు.

ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలి

- కలెక్టరేట్ల ఎదుట ఆశావర్కర్ల ధర్నా



ములుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

ములుగు కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): నెలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇచ్చేలా బడ్జెట్ సమావేశాలలో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు బుధవారం ములుగు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వేతనం పెంచడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడికి యత్నించగా అప్పటికే అక్కడ మోహరించిన పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం ఆశా వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ దివాకరకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ.దావూద్, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎమ్డీ.గఫూర్, మంజుల, ప్రభావతి, రాధ, కవిత, రజిత, సంధ్య, శ్రావ్య, శోభ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీఐటీయూ

కృష్ణకాలనీ(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారని, నిర్దిష్టమైన హామీలు ఇస్తానని చెప్పారన్నారు. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డివండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేతం విజయ, మెట్టుకొండ లక్ష్మి, సీఐటీయూ నాయకులు ఆకుదారి రమేష్, ఎం.రాజేందర్, ఐరెడ్డి తిరుమల, కె.రాధిక, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అదుపుతప్పి ట్రాలీఆటో బోల్తా

ఒకరికి తీవ్రగాయాలు

కాటారం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : కాటారం-మహదేవపూర్ మధ్యలో 353(సీ)జాతీయ రహదారిపై బుధవారం గూడ్స్ ట్రాలీ ఆటో బోల్తా పడింది. ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... గారెపల్లికి చెందిన సబ్బుల డీలర్ కోమండ్ల శ్రీనివాస్‌రెడ్డి ట్రాలీ ఆటోలో సరుకులు తీసుకుని కాటారం నుంచి మహదేవపూర్ వెళ్తుండగా రహదారిపై ఏర్పడ్డ గాడీల్లో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆటో ఒకవైపు ఒరగడంతో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి శ్రీనివాస్‌రెడ్డిపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో శ్రీనివాస్‌రెడ్డిని వరంగల్ ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ఏర్పడ్డ గాడీలు, గుంతలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

శివాలయం తెరిచేందుకు చర్యలు

వాజేడు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గత కొన్నేళ్లుగా పూజలకు నోచుకోకుండా మూసివేయబడిన శివాలయంను తెరిచేందుకు స్థానిక యువకులు నడుంబిగించారు. గత మూడు రోజులుగా శివాలయం చుట్టూ ఉన్న చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. బుధవారం ఆలయ ధర్మకర్త దత్తుడు బాబుతో స్థానిక యువకులు, పెద్దలు శివాలయం తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయన తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మాటిచ్చారు.

నడకతోనే ఆరోగ్యం

భూపాలపల్లిటౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): నడకతో ఆరోగ్యం కుదురుగా ఉంటుందని, దీనిని వైద్యులు కూడా గుర్తించారని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు తడుక కుమారస్వామిగౌడ్ అన్నారు. బుధవారం భూపాలపల్లిలోని జయశంకర్ పార్కు ఆవరణలో నూతన వాకర్స్ కమిటీకి ప్రమాణస్వీకారం చేయించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్‌గా కూరాకుల భారతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కుమారస్వామి హాజరై మాట్లాడారు. నడకతో పాటు మానసిక ఉల్లాసానికి యోగా, ధ్యానం కూడా అవసరమేనని అన్నారు. అందుకే ఈ సంస్థ అందర్నీ ప్రోత్సహించేందుకు గాను విశాఖపట్నంలో ప్రారంభమై దేశ వ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు. అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్ జంగా గోపాల్‌రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ రాంచందర్, హార్ట్‌ఫుల్‌నెస్ యోగా సంస్థ నోడల్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ మాట్లాడారు. అనంతరం జయశంకర్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు రొడ్డ రవీందర్, కార్యదర్శి కోల తిరుపతి గౌడ్, కోశాధికారి గూడెపు రఘు, గౌరవ అధ్యక్షుడు బిల్లా రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు కటుకోజ్వల రాజు, ప్రచార కార్యదర్శి బీమనాధుని సత్యనారాయణ, ముఖ్య సలహాదారుడు కేఎస్.మూర్తి, ఇతర సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

చిన్నకాళేశ్వరం కాలువల భూసేకరణకు సర్వే


సర్వే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

కాటారం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ధన్వాడ, మల్లారం గ్రామాల పరిధిలో కెనాల్స్ నిర్మాణం కోసం భూసేకరణపై బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. ఆదివారంపేట డెలివరీ సిస్టర్న్‌లో భాగంగా మెయిన్, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం చేపట్టడానికి మల్లారంలో సర్వే చేపట్టగా, ధన్వాడలో రైతులకు అవగాహన కల్పించారు. గూడూరు నుంచి మల్లారం కెనాల్ 4.115 కిలోమీటర్లు, గుమ్మళ్లపల్లి నుంచి ధన్వాడ కెనాల్ 3 కిలోమీటర్లు చేపట్టాల్సి ఉందని, ఇందుకోసం సుమారు 150 ఎకరాల భూసేకరణ జరగనుందని ఇరిగేషన్ డీఈఈ ఉపేందర్ తెలిపారు. మల్లారంలో పలువురు రైతులు కెనాల్ అలైన్‌మెంట్ మార్చాలని, గ్రామానికి ముంపు సమస్య తలెత్తుతుందని ఆందోళన చెందారు. దీంతో అధికారులు సాంకేతికంగా అన్నిరకాలుగా అనువుగా ఉండేలా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కెనాల్స్ నిర్మాణం జరుగుతుందని సర్దిచెప్పడంతో సర్వే సజావుగా సాగింది. ధన్వాడలో రైతులు తమ భూములు రహదారి పక్కనే ఉన్నాయని, మార్కెట్‌లో అధిక ధరలు పలుకుతున్నాయని, ఎకరాకు రూ.30లక్షలు చెల్లించి భూసేకరణ చేసుకోవాలని రైతులు అభ్యంతరం తెలిపారు. ఎస్సై-2 శ్రీనివాస్, పీఎస్సై గీతారాథోడ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ డీఐ రాములు, కాటారం ఆర్ఐ వెంకటయ్య, ఇరిగేషన్ ఏఈ వెంకన్న, మండల సర్వేయర్ వినయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద కాంగ్రెస్ నేత నల్లెల కుమారస్వామి స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం ప్రారంభించారు. వేసవి కాలం ప్రారంభమైందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండలో వీలైనంత తక్కువగా సంచరించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్‌కుమార్ పాల్గొన్నారు.

- మంగపేట: మండలంలోని కమలాపురం ప్రధాన కూడలిలో బుధవారం చలివేంద్రాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మాజీ ఎంపీపీ పచ్చ శేషగిరిరావు, కమలాపురం పంచాయతీ కార్యదర్శి కిషోర్‌లు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామంలోని పలు పార్టీల నాయకులు, యువజనులు, మహిళలు వ్యాపారులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఆటోలో మద్యం తరలింపు

- అంబేద్కర్ కూడలిలో అడ్డుకొని డీవైఎఫ్ఐ ఆందోళన

కృష్ణకాలనీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి పట్టణంతోపాటు పలు గ్రామాలకు ఆటోలో యథేచ్ఛగా మద్యాన్ని తరలిస్తుండటాన్ని డీవైఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. బుధవారం అంబేద్కర్ కూడలిలో మద్యం తరలించే ఆటోలను ఆపి వాటి ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడారు. ఆటోల్లో బహిరంగంగా మద్యాన్ని తరలిస్తున్నప్పటికి ఎవరూ అడ్డుకోవడం లేదన్నారు. సిండికేట్‌గా ఏర్పడి రూ.180కి దొరకాల్సిన మద్యాన్ని ఎక్కువ ధరకు బెల్టు షాపులకు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎక్సైజ్ సూపరింటెండెంటే అనుమతి ఇచ్చాడని, ప్రతీ ఒక్కరికి లంచాలు ఇచ్చి నడిపించుకుంటున్నామని సిబ్బంది చెప్పడం హేయమైన చర్య అన్నారు. అనేకమార్లు ఎక్సైజ్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలకు మద్యం సరఫరా మూలంగా యువత మద్యంతో పాటు గంజాయికి అలవాటుపడి పెడదారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ చూపి బెల్టు షాపులను వెంటనే నియంత్రించాలన్నారు. కాగా, ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు అంబేద్కర్ కూడలికి చేరుకొని వారిని బలవంతంగా పోలీసు వాహనంలో ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ బస్టాండ్‌ను త్వరగా నిర్మించాలి

ములుగు కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ములుగులో మోడల్ బస్టాండ్ నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని బీజేపీ ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మూడు నెలల క్రితమే రూ.5కోట్ల నిధులు మంజూరైనప్పటికీ పనులు ఎందుకు మొదలుపెట్టడం లేదని ప్రశ్నించారు. ఏటూరునాగారంలో డిపో నిర్మాణం శుభపరిణామమని, ములుగులో మినీ డిపోనైనా నిర్మించాలన్నారు. సరిపడా బస్సులు లేక, సమయానికి రాక జిల్లాకేంద్రంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైకాని మహేందర్, కొత్తపల్లి విజేందర్, ఏరువ పాపిరెడ్డి, యాద సంపత్, కట్టయ్య, రాజ్‌కుమార్, వైనాల సంపత్, కుక్కల పవన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పార్టీల సహకారం అవసరం

- కలెక్టర్ రాహుల్‌శర్మ


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది నవంబరు నుంచి ఇప్పటి వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం-6 కింద 1,040 దరఖాస్తులు రాగా, 973 విచారణ పూర్తి చేశామన్నారు. చిరునామా మార్పు, కరెక్షన్ దరఖాస్తులను విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా రూపకల్పనకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ ఏజెంట్లను నియమించుకొని జాబితా అందజేయాలన్నారు. రెండు ఓట్లున్న ఓటర్లనే తొలగించేందుకు రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలు అందించాలన్నారు. సమావేశంలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ అబ్బాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఈ నెల 21వ తేది నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా బోధన సాగిందన్నారు. గతేడాది వార్షిక ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 16వ స్థానంలో జిల్లా నిలిచిందన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈనెల 21నుంచి ఏప్రిల్ 4వ తేది వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 121 పాఠశాలలకు చెందిన 3,449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సౌకార్యం కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలకు కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల సమీపాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని పేర్కొన్నారు.

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులకు కలెక్టర్ ఆదేశం

ములుగు కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర అధికారులను ఓ ప్రకటనలో ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ సిబ్బంది కిట్లతో అందుబాటులో ఉండాలన్నారు. బాలికలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించే క్రమంలో మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బందిచే మాత్రమే తనిఖీ చేయించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టిపరిస్థితిలోనూ సెంటర్‌లోకి తీసుకురాకుండా చూడాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేయడం, పరీక్ష అనంతరం సీల్‌వేసే ప్రక్రియను సీసీ కెమెరాల పరిధిలో నిర్వహించాలన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

అనధికార లేఅవుట్‌లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31లోపు రుసుము చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. క్రమబద్ధీకరించుకోని భూములకు రాబోయే రోజుల్లో ఎటువంటి రిజిస్ట్రేషన్‌లు, నిర్మాణాలకు అనుమతించడం జరగదన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ

మల్హర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో పీఎంశ్రీలో సాగుతున్న పనులను బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మాణంలో సైన్స్ ల్యాబ్, ఆర్‌వో ప్లాంటును పరిశీలించారు. మొదటి అంతస్తులోని తరగతి గదుల కిటికీలకు తలుపులు, గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం స్కూల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. సమస్యలు ఉంటే తెలపాలని విద్యార్థులను కోరారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యామ్ సుందర్, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, అధికారులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం


ఏటూరునాగారంలో సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదించడంతో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క చిత్రపటాలకు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఏటూరునాగారంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు రఘు హాజరై మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ.ఖలీల్ ఖాన్, నాయకులు గుడ్ల దేవేందర్, ముక్కెర లాలయ్య, చెన్నూరి బాలరాజు, వావిలాల నర్సింగరావు, చిన్నఎల్లయ్య, సరికొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

- గోవిందరావుపేట : రాష్ట్రంలో కుటుంబ సర్వే కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.
- మంగపేట: బీసీ బిల్లుకు అసెంబ్లీలో ఆమోద ముద్ర తెలుపడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సీతక్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చిత్ర పటాలకు కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. మంగపేట లో బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరుపుకున్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్‌డీవో

మహాముత్తారం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాదారం గ్రామ సమీపంలోని మామిడికుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్‌డీవో నరేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే వేతనం రూ300 వరకు వస్తుందని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

వాజేడు, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్ శాఖ ఏడీఈ ఆకిటి స్వామిరెడ్డి అన్నారు. బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంను మండలంలోని చంద్రుపట్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు కెపాసిటర్లు అమర్చుకోవాలని, కెపాసిటర్లతో విద్యుత్ లైన్లపై భారం పడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అర్షద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప స్వాధీనం

వెంకటాపురం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలుబాక అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న టేకు దిమ్మెలను అటవీశాఖ అధికారులు మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అటవీశాఖ అధికారి వంశీకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆలుబాక అటవీ ప్రాంతం నుంచి టేకు దిమ్మెలను తరలిస్తున్నారనే సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని అన్నారు. టేకు దిమ్మెలను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని వెంకటాపురం అటవీశాఖ కార్యాలయానికి తరలించామని తెలిపారు. టేకు దిమ్మెల విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

వెంకటాపురం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి అప్పల నాయుడు మండల అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 పంచాయతీల్లోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రజలు, కూలీలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ములుగు కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు ఎవ్వరు విక్రయించినా, ఉపయోగించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారంఇవ్వాలని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. బుధవారం ములుగులోని సాధనహైస్కూల్‌లో మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యం విలువైనదని, భవిష్యత్తును గొప్పగా మలుచుకునేందుకు విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఏటూరునాగారం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): కిరాణం షాపు వ్యాపారులు మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవవని ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఉన్న కిరాణం షాపుల్లో స్నిపర్ డాగ్ ద్వారా విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, ఏజెన్సీ ప్రాంతంలో యువత మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారనే సమాచారం మేరకు ఈ తనిఖీలు నిర్వహించామని ఎస్సై తెలిపారు. అనంతరం షాపుల యజమానులకు మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనం గడపాలని ఆయన సూచించారు. పోలీసు, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

గనుల మేనేజర్లకు ఏఐటీయూసీ వినతులు

కృష్ణకాలనీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి ఏరియాలో అన్ని గనుల డిపార్టుమెంట్లపై మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో అధికారులను చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను, అలాగే చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను ప్రైవేట్ పరం చేయడంతో యాజమాన్యం, ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేటీకే ఇంక్లైన్‌లో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ సదయ్య, కొమురయ్య, దేవ, కేటీకే ఓసీ-2లో ఫిట్ సెక్రటరీ కరీముల్లా, చేరాలు, కృష్ణ, నారాయణ, కేటీకే 5 ఇంక్లైన్‌లో అఫిఫ్‌పాషా, దోర్నాల తిరుపతి, రాజేందర్, 6 ఇంక్లైన్‌లో చంద్రమౌళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్షల ఏర్పాట్లపై డీఈవో సమావేశం

భూపాలపల్లి టౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై డీఈవో రాజేందర్ బుధవారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులతో జూమ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పరీక్షల సందర్భంగా తలెత్తే సమస్యల పరిష్కారం కోసం డీఈవో కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆయా పాఠశాలల్లో కూడా పొందవచ్చని తెలిపారు. ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి ఉంటుందని, అలాగని ఆలస్యంగా వస్తే చర్యలు తప్పవని అన్నారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, కాగా అరగంట లోపే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కృష్ణకాలనీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులంతా పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్దారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగి భవిష్యత్తును సాధించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సంతకం చేసిన అందరు చదవాలి.. అందం ఎదగాలి అనే ప్రేరణ కరపత్రాల్ని, పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, ఉపాధ్యాయలు, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, తిరుపతిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సునిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి మహిళల క్షీరాభిషేకం

మొగుళ్లపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం మహిళా సంఘాల నాయకురాళ్లు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ధనసరి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం రవివర్మ మాట్లాడుతూ మండలంలో 657 మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలకు గాను రూ.కోటి6లక్షల 97,294లు ఆయా సంఘాల ఖాతాలో జమ కావడం జరిగిందని అన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్‌ఎమ్డీ.రఫీ, సెర్ప్ సిబ్బంది గాజుల బాబూరావు, బత్తిని శ్రీనివాస్, ప్రవీణ్, పసరగొండ రేవతి, వీవోఏలు తిరుపతి, లలిత, పావని, రమాదేవి, రమ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జయశంకర్
Jayashankar Aco - 9985426984, Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram SR - 7673960447
ACM - 9985411664